క్లుప్తంగా

అధికారికంగా నిర్వహించాలి



నల్లబెల్లి : మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించాలనే ప్రభుత్వ ఆదేశాలను విస్మరించిన ఎంపీడీఓ నర్సింహామూర్తిపై చర్యలు తీసుకోవాలని ఎంపీటీసీ జన్ను జయరావు డిమాండ్ చేశారు. ఈ మేరకు దళిత సంఘాల ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో శుక్రవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమాల్లో దళిత విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య, ఎబీఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్, నాయకులు నాగెల్లి ప్రకాశ్, గన్నేబోయిన చేరాలు, పుల్లూరి శివప్రసాద్, సురేష్, రాజేందర్, కుమారస్వామి పాల్గొన్నారు.

అట్రాసిటి కేసు నమోదు

గీసుకొండ : మండలంలోని మనుగొండకు చెందిన దబ్బెట స్పందన ఫిర్యాదు మేరకు ఆమె భర్త, అత్తమామలపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేసినట్టు ఇన్‌స్పెక్టర్ ఎల్.పవన్ కుమార్ తెలిపారు. మనుగొండకు చెందిన తాను, ధర్మారం గ్రామానికి చెందిన లింగాల కుమార్ ఇటీవల కులాంతర వివాహం చేసుకున్నట్టు స్పందన ఫిర్యాదులో పేర్కొన్నారు. కుమార్ తల్లిదండ్రులు వివాహాన్ని అంగీకరించకపోవడంతో తాము మనుగొండలోనే నివాసం ఉన్నట్టు తెలిపారు. ఈ క్రమంలో ఇటీవల కుమార్‌తోపాటు అతడి తల్లిదండ్రులు దళితురాలివంటూ కులం పేరుతో దూషించి జుట్టుపట్టుకుని కొట్టినట్టు ఫిర్యాదులో వివరించారు. మామునూరు ఏసీపీ తిరుపతి దర్యాప్తు చేస్తున్నారు.

విద్యుదాఘాతంతో గేదె మృతి



నర్సంపేట రూరల్ : విద్యుదాఘాతంతో గేదె మృతి చెందిన ఘటన మండలంలోని ముత్తోజిపేట శివారులో శుక్రవారం చోటు చేసుకుంది. గ్రామస్తుల కథనం ప్రకారం.. నర్సంపేట మండలంలోని ముత్తోజిపేటకు గోగు కుమారస్వామికి చెందిన గేదె మేత కోసం గ్రామ శివారులోకి వెళ్లింది. నీళ్లు తాగేందుకు కొమ్మాయిగూడెం చెరువులోకి దిగింది. ఈ క్రమంలో రైతులు నీళ్లు పారించేందుకు చెరువులో మోటార్ల కోసం వేసిన ఉంచిన విద్యుత్ తీగలు తగిలి అక్కడికక్కడే మృతి చెందింది. సుమారు రూ.50 వేల విలువైన గేదె మృతి చెందిందంటూ కుమారస్వామి కన్నీరు మున్నీరయ్యాడు. ఎంపీటీసీ గంగిడి సాంబరెడ్డి, వార్డు సభ్యులు బూర సుమన్, అక్బర్, బాబురావు, రమేశ్, రాజు ఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. బాధిత రైతును ఓదార్చారు.

ఆర్థికసాయం




చెన్నారావుపేట : మండలంలోని పాపయ్యపేట గ్రామానికి చెందిన సయ్యద్ యాకూబ్ పాషా ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా బాధిత కుటుంబానికి గ్రామస్తుల సాయంతో స్థానికులు యాకూబ్ పాషా, అబ్దుల్ పాషా గురువారం రూ.7 వేల సాయం అందజేశారు. అనంతరం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ఐనవోలు : మండలంలోని ముల్కలగూడెం 11 కేవీ ఫీడర్ పరిధిలో చెట్టు కొమ్మల తొలగింపు, లైన్ మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 7 నుంచి 10 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపేస్తామని ఇన్‌చార్జ్ ఏఈ శివకుమార్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ముల్కలగూడెం, నర్సింహులగూడెం వినియోగదారులు సహకరించాలని కోరారు.

పోలీస్‌స్టేషన్‌లో ఇఫ్తార్ విందు



ఖిలా వరంగల్ : వరంగల్ మిల్స్‌కాలనీ పోలీస్ స్టేషన్‌లో ఇన్‌స్పెక్టర్ మల్లయ్య ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం ఇఫ్తార్ పార్టీ ఏర్పాటు చేశారు. ముందుగా రౌషన్ షహీద్ దర్గా అధ్యక్షుడు సయ్యద్ ఆరీఫొద్దీన్, సామాజిక కార్యకర్త ఎండి.ఫసీతో కలిసి ఇన్‌స్పెక్టర్ మల్లయ్య ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఉపవాసం ఉన్న ముస్లింలకు ఇన్‌స్పెక్టర్ ఖర్జూరా అందజేసి ఇఫ్తార్ విందు ఇచ్చారు. కార్యక్రమంలో ఎస్సై మున్నీరుల్లా, సిబ్బంది పాల్గొన్నారు.

నర్సంపేట రూరల్ : జిల్లా ఆస్పత్రిలో నివాళులర్పిస్తున్న డాక్టర్ గోపాల్, తదితరులు



వర్ధన్నపేట : నివాళులర్పిస్తున్న ఎంపీడీఓ, తదితరులు



ఖానాపురం : నివాళులర్పిస్తున్న ఎంపీపీ ప్రకాశ్‌రావు, తదితరులు



జగ్జీవన్‌రామ్‌కు ఘన నివాళి



నర్సంపేట: నివాళులర్పిస్తున్న జేఏసీ నాయకులు

నర్సంపేట/నర్సంపేట రూరల్ : పట్టణంలోని జిల్లా ఆస్పత్రి ఆవరణలో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి సూపరింటెండెంట్ డాక్టర్ గోపాల్, ఎస్సీ బాలికల కళాశాలలో ఏబీఎస్ఎఫ్ నాయకులు, టీఎస్ ఎమ్మార్పీఎస్, దళిత ప్రజాసంఘాల జేఏసీ ఆధ్వర్యంలో నివాళులర్పించారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు ఆరెపల్లి బాబు, జేఏసీ నాయకులు తడుగుల విజయ్, తదితరులు జగ్జీవన్‌రామ్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. బడుగుల అభ్యున్నతే జగ్జీవన్‌రామ్‌కు పాలకులు ఇచ్చే నిజమైన నివాళి అన్నారు. జగ్జీవన్‌రామ్‌కు కేంద్ర ప్రభుత్వం భారతరత్న ప్రకటించాలని కోరారు.

వర్ధన్నపేట : స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి ఎంపీడీఓ వెంకటరమణ, అంబేడ్కర్ సెంటర్ వద్ద విగ్రహానికి కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి నిమ్మాని శేఖర్‌రావు, కాంగ్రెస్ కార్యాలయంలో ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు నరుకుడు వెంకటయ్య, ఇల్లందలో పీఏసీఎస్ చైర్మన్ రాజేశ్ ఖన్నా పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఖానాపురం : ఎంపీడీఓ కార్యాలయంలో జగ్జీవన్ రామ్ చిత్రపటానికి ఎంపీపీ వేములు ప్రకాశ్‌రావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకటనర్సయ్య, తదితరులు నివాళులర్పించారు.

పర్వతగిరి : మండల పరిషత్ కార్యాలయంలో



వర్ధన్నపేట : నివాళులర్పిస్తున్న శేఖర్‌రావు, తదితరులు



పర్వతగిరి : నివాళులర్పిస్తున్న ఎంపీడీఓ, తదితరులు



గీసుకొండ : నివాళులర్పిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు



దుగ్గొండి : మండల పరిషత్ కార్యాలయంలో..



సంగెం: నివాళులర్పిస్తున్న ఎంపీడీఓ, తదితరులు



నెక్కొండలో..



నల్లబెల్లి: నివాళులర్పిస్తున్న ఎంపీటీసీ జయరావు

జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి ఎంపీడీఓ శంకర్, మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో మాదిగ సంక్షేమ సంఘం మండల కన్వీనర్ బొట్ల భాస్కర్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు.

గీసుకొండ : మండలంలోని ఎలుకుర్తి హవేలీలో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు ఇనుముల పూర్ణయ్య ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు.

దుగ్గొండి : మండల పరిషత్ కార్యాలయంలో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి ఏపీఓ శ్రీనివాస్ ఆధ్వర్యంలో పూలమాల వేసి నివాళులర్పించారు.

సంగెం : మండల పరిషత్ కార్యాలయంలో, మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో, మండలంలోని గవిచర్లలో జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఎంపీడీఓ కాసర్ల రవీందర్, ఎంపీఓ కొమురయ్య, మాదిగ కుల సంఘం సహకార సొసైటీ నాయకులు, సర్పంచ్‌ల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు గుండేటి బాబు, తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

నల్లబెల్లి : తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి ఎంపీటీసీ జన్ను జయరావు నివాళులర్పించి మాట్లాడారు.

నెక్కొండ : మండల కేంద్రంలోని అంబేడ్కర్ భవన్‌లో ఎమ్మార్పీఎస్ (టీఎస్) మండల అధ్యక్షుడు ఈదునూరి యాకూబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి వరంగల్ ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జ్ ఈదునూరి యాకయ్య నివాళులర్పించి మాట్లాడారు.

మొరం దందా.. చర్యలు శూన్యం



జేసీబీతో మొరం తోడుతున్న దృశ్యం

చెన్నారావుపేట : మండలంలోని అమీనాబాద్, చెన్నారావుపేట, ధర్మతండా తదితర గ్రామాల పరిధిలో మొరం దందా జోరుగా సాగుతోంది. అయినా సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు మండిపడుతున్నారు. ధర్మతండా శివారులో ఓ వ్యాపారి శుక్రవారం అక్రమంగా జేసీబీతో గుట్ట నుంచి ట్రాక్టర్లలో భారీగా మొరం తరలించడం కనిపించింది. నిత్యం మొరం దందా సాగుతోందని ప్రజలు వాపోతున్నారు. సదరు అక్రమార్కుడు ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా మొరం తరలిస్తూ ట్రిప్పుకు రూ.800 నుంచి వెయ్యి రూపాయల వరకు చొప్పున సొమ్ము చేసుకుంటున్నాడని బహిరంగంగానే పలువురు విమర్శిస్తున్నారు. అయినా రెవెన్యూ, పోలీసు, ఇతర శాఖల అధికారులు పట్టించుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. అక్రమార్కులు ప్రభుత్వ శాఖల అధికారులను, ప్రజాప్రతినిధులను ప్రలోభాలకు గురి చేసి మొరం దందా సాగిస్తున్నట్టు తెలుస్తోంది. ఇకనైనా ప్రభుత్వం, సంబంధిత శాఖల ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి మొరం దందాకు అడ్డుకట్ట వేయాలని ప్రజలు కోరుతున్నారు.

'ఎన్నికల్లో కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పాలి'



సమావేశంలో మాట్లాడుతున్న సారంగపాణి

నల్లబెల్లి : రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఓడించి గుణపాఠం చెప్పాలని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బానోత్ సారంగపాణి కోరారు. మండలంలోని మేడపల్లిలో శుక్రవారం నిర్వహించిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ పాలనలో పల్లెలు సుభిక్షంగా ఉండగా కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక కరువు కోరల్లో చిక్కుకున్నాయని ఆందోళన వెలిబుచ్చారు. కాంగ్రెస్ పార్టీ అసమర్థ, మోసపూరిత పాలనతోనే పల్లెలో సాగునీటి సమస్య నెలకొందని చెప్పారు. చేతికొచ్చిన పంటలు ఎండిపోతున్నాయని తెలిపారు. ప్రకృతి వైపరీత్యాలతో దెబ్బతిన్న పంటలకు సంబంధించి బాధిత రైతులకు ఎకరాకు రూ.25 వేల చొప్పున పరిహారం చెల్లించాలని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు రైతులు పండించిన పంటలకు క్వింటాకు రూ.500 బోనస్ చెల్లించాలని, రూ.2 లక్షల రుణమాఫీ వెంటనే అమలు చేయాలని, వ్యవసాయ యాంత్రీకరణ సబ్సిడీ పథకాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ మోసపూరిత పాలనకు వ్యతిరేకంగా నేడు (శనివారం) ఉదయం పట్టణంలో నిర్వహించనున్న రైతు నిరసన దీక్షకు రైతులు, పార్టీ నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో పీఏసీఎస్ చైర్మన్ చెట్టుపల్లి మురళీధర్, వైస్ చైర్మన్ తక్కళ్లపల్లి మోహన్‌రావు, నాయకులు ఊడుగుల ప్రవీణ్ గౌడ్, కక్కెర్ల శ్రీనివాస్ గౌడ్, గందె శ్రీనివాస్ గుప్తా, ఇంగ్లే శివాజీ, మామిండ్ల మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తిగత, పరిసరాల శుభ్రత కీలకం



ఏసీఎం పిచికారీ చేయిస్తున్న వైద్యాధికారులు



రక్తపరీక్ష చేస్తున్న సిబ్బంది

ఖానాపురం : ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రజలు వ్యక్తిగత, పరిసరాల శుభ్రత పాటించాలని సబ్ యూనిట్ ఆఫీసర్ నంద సూచించారు. మండలంలోని బుధరావుపేటలోని ఎస్సీ కాలనీలో శుక్రవారం తీమోపాస్, ఇండ్ల ముందు ఏసీఎం 5 శాతం స్ప్రే చేయించారు. అనంతరం ఉచిత వైద్యశిబిరం నిర్వహించి 28 మందికి రక్త పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. అనంతరం నంద మాట్లాడారు. పరిసరాలను శుభ్రంగా ఉంచుకోకపోతే ఇబ్బందులు తప్పవన్నారు. ఇండ్ల చుట్టూ నీటి నిల్వల్లేకుండా చూసుకోవాలని చెప్పారు. నీటి నిల్వలున్న చోట పంచాయతీ అధికారులు ఎప్పటికప్పుడు బ్లీచింగ్ పౌడర్ చల్లడంతోపాటు తీమోపాస్‌ను పిచికారీ చేయించాలని తెలిపారు. కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ గొడిశాల భాస్కర్, జ్యోతి, ఆశవర్కర్లు భవానీ, జ్యోతి, లలిత, భారతమ్మ పాల్గొన్నారు.

ప్లాస్టిక్ గన్నులతో కోతులకు చెక్

వర్ధన్నపేట : పంట పొలాలను కోతుల బెడద నుంచి కాపాడేందుకు రైతులు అవస్థ పడుతున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో కోతుల బెడద నివారించేందుకు ఓ చక్కటి మార్గం దొరికింది. ప్లాస్టిక్ పైపులో కార్బోహైడ్రేట్ మూలకాన్ని వినియోగించి తయారు చేసిన గన్ను పేల్చగా వచ్చే భారీ శబ్దంతో కోతులు పరుగులు పెడుతున్నాయని రైతులు చెబుతున్నారు. ఈ గన్నులు వర్ధన్నపేట పట్టణంలో విక్రయిస్తున్నారు.



ప్లాస్టిక్ గన్నులను విక్రయిస్తున్న వ్యాపారి

పెద్దమ్మతల్లికి బోనాలు



చెన్నారావుపేట : మండలంలోని ఉప్పరపల్లిలో శుక్రవారం పెద్దమ్మ బోనాల పండుగ ఘనంగా నిర్వహించారు. ముదిరాజ్ ఎంప్లాయీస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్(మెపా) వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు పులి దేవేందర్, కుల పెద్దలు చీరబోయిన భిక్షపతి, సొసైటీ అధ్యక్షుడు చెలకలపల్లి పెద్ద వీరస్వామి, తదితరులు పెద్దమ్మ తల్లికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించారు. మహిళలు బోనాలతో తరలివచ్చి పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో కుల పెద్దలు సిరబోయిన యాకయ్య, చేరాలు, చిన్న వీరస్వామి, భిక్షపతి, వీరస్వామి, పెద్ద రమేశ్, ఐలుమల్లు, చిన్న రమేశ్, తదితరులు పాల్గొన్నారు.

నేటి సదరం క్యాంపును వినియోగించుకోండి

నర్సంపేట రూరల్ : నర్సంపేటలోని ప్రభుత్వ జిల్లా ఆస్పత్రి ఆవరణలో నేడు (శనివారం) నిర్వహించనున్న సదరం క్యాంపును ఆర్థో, మానసిక విభాగాలకు సంబంధించిన దివ్యాంగులు వినియోగించుకోవాలని ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ గోపాల్ శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. నర్సంపేట డివిజన్‌లోని నర్సంపేట, చెన్నారావుపేట, దుగ్గొండి, ఖానాపూర్, నల్లబెల్లి, నెక్కొండ మండలాలతోపాటు పరకాల నియోజకవర్గంలోని గీసుగొండ మండలానికి చెందిన దివ్యాంగులకు జిల్లా ఆస్పత్రిలో క్యాంప్ ఏర్పాటు చేసినట్టు పేర్కొన్నారు. వర్ధన్నపేట సీహెచ్‌సీకి స్లాట్ బుక్ చేసుకున్న దివ్యాంగులు సైతం క్యాంప్‌కు హాజరు కావాలని తెలిపారు. స్లాట్ రసీదు, వైద్యానికి సంబంధించిన వైద్యుడి చీటీలు, ఎక్స్‌రే రిపోర్టులు, ఆధార్, రేషన్ కార్డు జిరాక్స్, ఫొటోలు వెంట తీసుకుని ఉదయం 10 గంటలకు ఆస్పత్రికి రావాలని తెలిపారు.

దైవారాధనతోనే సుఖశాంతులు



పంచాంగాన్ని ఆవిష్కరిస్తున్న వెంకటాచార్యులు, తదితరులు

● ప్రముఖ సిద్ధాంతి వెంకటాచార్యులు

నర్సంపేట : రానున్న క్రోధి నామ సంవత్సరంలో దైవారాధనతోనే ప్రజలకు సుఖశాంతులు లభించగలవని ప్రముఖ సిద్ధాంతి వెంకటాచార్యులు తేటతెల్లం చేశారు. శ్రీమాన్ ఉభయ వేదాంత పండితులు శ్రీమాన్ సంపన్ముడుంబై వెంకటాచార్యులు గణించిన శ్రీక్రోధి నామ సంవత్సర పంచాంగాన్ని పట్టణంలోని శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం ధరణిశ్రీ ఫౌండేషన్ సౌజన్యముతో వికాస తరంగిణి ఆధ్వర్యంలో అర్చకులు కృష్ణమాచార్యులు, మాధవాచార్యులు, రామానుజాచార్యులు, ఆలయ కమిటీ అధ్యక్షుడు ఎర్ర జగన్‌మోహన్ రెడ్డి సమక్షంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిద్ధాంతి వెంకటాచార్యులు మాట్లాడారు. క్రోధి నామ సంవత్సర ఫలితాలను వివరించారు. కుటుంబాల్లో విరోధాలు తలెత్తుతాయని చెప్పారు. రాజకీయ నాయకుల్లో విభేదాలతో పరిపాలన అస్తవ్యస్తం అవుతుందని తెలిపారు. వర్షపాతం తక్కువగా ఉంటుందని, మే నెలలో అకాల వర్షాల వల్ల వ్యవసాయదారులు పంటలు నష్టపోయే ప్రమాదం ఉందని వివరించారు. ఏప్రిల్ నుంచి కర్షకులకు కొంత మేలు జరుగుతుందన్నారు., కరువు ఏర్పడే అవకాశం ఉందని చెప్పారు. పరిశ్రమలు, వ్యవసాయదారులకు, ఉద్యోగస్తులు, చేతి వృత్తితో జీవితం గడిపే వారికి స్వల్ప లాభం ఉంటుందని తెలిపారు. ఆలయ కమిటీ చైర్మన్ జగన్‌మోహన్‌రెడ్డి మాట్లాడుతూ పంచాంగాన్ని గణించడం జ్యోతిష్య పండితులైన వెంకటాచార్యులకే సాధ్యమని కొనియాడారు. ఆలయ పునరుద్ధరణ పనులు చేపడతామన్నారు. కార్యదర్శి రంగనాథ్‌స్వామి మాట్లాడుతూ 200 పంచాంగములు ఉచితంగా పంపిణీ చేస్తామని చెప్పారు. అనంతరం వెంకటాచార్యులును ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో విటి సభ్యులు రేణుక, రూప, లక్ష్మి శ్రీవిద్య, ఆలయ కమిటీ సభ్యులు నిరంజన్, శ్రీధర్, యాకయ్య, వీరయ్య, తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతోనే సంపూర్ణ ఆరోగ్యం



టీషర్టులు అందిస్తున్న ఎంఎస్ఓ బుచ్చయ్య

తొర్రూరు : క్రీడలతో సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని విద్యాశాఖ ఎంఎస్ఓ మహంకాళి బుచ్చయ్య అన్నారు. శుక్రవారం డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ హైస్కూల్ ఆవరణలో ఎంప్లాయీస్ వాలీబాల్ అసోసియేషన్ ప్రథమ వార్షికోత్సవ కార్యక్రమం చేపట్టారు. వాలీబాల్ క్రీడలో ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులు, టీషర్టులు అందించారు. అసోసియేషన్ అధ్యక్షుడు గొడిశాల నగేష్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఎంఎస్ఓ మాట్లాడారు. కార్యక్రమంలో సంఘ ప్రధాన కార్యదర్శి దేవులపల్లి శంకర్, కోశాధికారి ఫణీంద్ర, ప్రతినిధులు వెంకట్‌రెడ్డి, వెంకన్న, మధుకర్ పాల్గొన్నారు.

ప్రజల దాహార్తి తీర్చేందుకే చలివేంద్రాలు

పెద్దవంగర : వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకే చలివేంద్రాలు తోడ్పడతాయని వైస్‌ఎంపీపీ బొమ్మెరబోయిన కల్పన అన్నారు. శుక్రవారం మండలంలోని అవుతాపురంలో జనవికాస స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మాజీ సర్పంచ్ సబ్బెండి మంజులతో కలిసి ఆమె ప్రారంభించారు. మైలపాటి సులోచన దేవి తన భర్త జ్ఞాపకార్థం చలివేంద్రాన్ని ఏర్పాటుకు సాయం అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో జనవికాస కోఆర్డినేటర్ శైలజ, శోభరాణి, తదితరులు పాల్గొన్నారు.



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న కల్పన, తదితరులు

సీపీఆర్‌తో ప్రాణరక్షణ



ఖిలా వరంగల్: వయస్సుతో సంబంధం లేకుండా వచ్చే గుండెపోటు అనేది సాధారణమైందని, గుండెపోటు వస్తే వెంటనే సీపీఆర్ చేసి ప్రాణాలను నిలబెట్టవచ్చని మెడికేర్ ఆస్పత్రి వైద్యుడు డాక్టర్ వెంకటేష్, కమాండెంట్ శివప్రసాద్‌రెడ్డి సూచించారు. ఈమేరకు ఖిలా వరంగల్ మండలం మామునూరు టీఎస్ఎస్పీ నాలుగో బెటాలియన్‌లో బేగంపేట మెడికేర్ వైద్య బృందం ఆధ్వర్యంలో శిక్షణ పొందుతున్న 453 మంది టీఎస్ఎస్పీ కానిస్టేబుళ్లకు సీపీఆర్‌పై శుక్రవారం అవగాహన కల్పించారు. కార్యక్రమంలో యూనిట్ ఆస్పత్రి డాక్టర్ అన్వేషణి, మెడికేర్ వైద్యులు డాక్టర్ వినోద్‌కుమార్, రూబెన్, సతీష్‌కుమార్, ఫార్మసిస్ట్ జలగం రమేష్, వైద్య సిబ్బంది, శిక్షణ కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.